# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,9 ఫిబ్రవరి 2025 — 8 పేజీలు


## ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా మీ కోసం తాత్కాలికంగా రద్దు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రతి సోమవారం జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు.జిల్లాలోనిఅన్ని డివిజనల్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో ,మున్సిపల్ కార్యాలయాల్లో జరుగు పిజిఆర్ఎస్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు.





## కోడ్ ముగియగానే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

**- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీద్వారావచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కూటమి ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు డీఎస్సీ ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. స్థానిక బిఆర్ఎంవి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈ తరగతులను శనివారం మంత్రి సందర్శించారు. ఈసందర్భంగా తరగతులకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 16 వేల ఉపాధ్యాయుల పోస్టులకు తొలి సంతకం చేశారన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించివచ్చేవిద్యా సంవత్సరానికి ముందుగానే

- తరువాయి 2లో..

### అవినీతి,కుంభకోణాలు, వారసత్వ,జైలు పార్టీలకు

## చరమగీతం

**- ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయంపై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ /భీమవరం,మేజర్‌న్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఘనవిజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం భీమవరం లోని కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం ద్వారా ఢిల్లీలో బిజెపి విజయం పై పత్రిక ప్రకటన విడుదల చేశారు. డిల్లీలో బిజెపి విజయం కోసం అహర్నిశలు కష్టపడి దేశ రాజధానిలో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసి ఆ లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు,బిజెపి కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోనే ఢిల్లీ అభివృద్ధి చెందుతుందని అక్కడ ప్రజలు విశ్వసించారని, అవినీతిని పారద్రోలుతామని చెబుతూ అవినీతే ఎజెండాగా పరిపాలన సాగించిన అరవింద్ క్రేజీవాల్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బీజేపీకి సంపూర్ణమైన మద్దతు తెలిపిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయంతో ఏలూరులో సంబరాలు..

**- విజయోత్సవ సంబరాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే ఢిల్లీ సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు భావించి మోడీ నేతృత్వంలోని బిజెపి ఘనవిజయాన్ని కట్టబెట్టారని బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటంతో ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సంబరాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ జై బిజెపి, జై జై మోదీ అంటూ నినాదాలు చేశారు. 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ రాజకీయ చరిత్రను ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి తిరిగి రాసిందని గారపాటి చౌదరి అన్నారు.అభివృద్ధి,సంక్షేమం, సర్వతోముఖాభివృద్ధితో పాటు దేశ సమైక్యత, సమగ్రతలు బిజెపి పాలన తోనే సాధ్యమనే విషయాన్నీ ఢిల్లీ ప్రజలు తమ తీర్పు ద్వారా చాటి చెప్పారని ఆయన అన్నారు.

- తరువాయి 2లో..

## నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి

**- వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు**



**భీమవరం,మేజర్‌న్యూస్:** వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామీణపట్టణప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు.వీటికిసంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారులను సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్‌మిషన్ ద్వాం తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు వాతావరణ శాఖ అంచనాలమేరకు ఈసంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ అవకాశం ఉందని, తాగునీటి చెరువులకు అవసరమైన నీటిని ఎప్పటికప్పుడు నింపుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి అనేది ఎక్కడ ఉండకూడదని, కాలువలు కట్టేసే సమయం ఇంకా ఉన్నందున అన్నిముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

# ఏవి నగరంలో అత్యంత వైభవంగా కళ్యాణ శ్రీనివాసుని కళ్యాణం





తొండంగి,మేజర్‌న్యూస్ : తుని నియోజకవర్గం తొండంగి మండలం ఏ.వీ. నగరం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు కళ్యాణ కర్తలుగా ఆ దేవదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకునికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీవారికి సుప్రభాత సేవతో రెండవ రోజు కార్యక్రమాలు గోవింద నామస్మరణల నడుమ అత్యంత అట్టహాసంగా జరిగాయి. 108 అష్టోత్తర శతకలశ, మహాసంప్రోక్షణ, లక్ష తులసీ పూజలు వేదపండితుల వేద ఘోష నడుమ జరిగాయి. అలాగే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా జరి గాయి. అనంతరం యనమల దంపతులు మహానారాయణ హోమాన్ని జరిపారు. ఆతర్వాత శ్రీ దేవీ భూదేవి సమేతుడయిన కళ్యాణ వెంకటేశ్వ౦స్వామి వార్లను సుగంధ పుష్పాలంకరణతో ఉత్సవమూర్తులను మంగళవా యిద్యాలతో తోడ్కొని వచ్చిన వేదపండితులు కళ్యాణ వేదికపై ప్రతిష్ఠించారు.కళ్యాణ కర్తలయిన యనమల దంపతులతో పూజా కార్యక్ర మాలు నిర్వహించి కళ్యాణ తంతును పూర్తిచేసారు.అశేష భక్తజనుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక నగరంగా ఏ.వీ.నగరం మార్మోగింది. జిల్లా ప్రముఖుల ఆగమనంతో ఏ.వీ. నగరం పులకరించింది. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, బండారు సత్యానందరావు బ్రహ్మోత్సవాలకు వచ్చి కళ్యాణ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మరోవైపు తుని నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన యనమల అభిమానులతో ఏవీ నగరం ప్రధాన వీధులు కిక్కిరిసి పోయాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని విద్యుత్ కాంతులతో ఏవీ నగరం శోభాయమానంగా దగదగలాడింది. స్వామి వారి కళ్యాణం అనంతరం మహాఅన్నసమారాధన జరిగింది. అంచనాలకు మించి భక్తజనులు రావడంతో ఎవరికి ఇబ్బంది లేకుండా సాయంత్రం 4 గంటల వరకు అన్నసమారాధన కొనసాగింది. సాయంత్రం రథోత్సవం భక్తుల కోలాహలం నడుమ పురవీధుల గుండా జరిగింది. కోలాట ప్రదర్శనలు, తప్పెట గుళ్ళు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# భక్త జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తదనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో సౌకర్యాల విషయంలో భక్తులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో నలుమూలల నుంచి స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. భక్తుల అవసరాలకు తగిన విధంగా క్యూ లైన్లు, సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన సిబ్బంది వాటి గురించి పట్టించుకోవడం లేదని, భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.50 లక్షలు సమకూరింది.

# కుంభమేళా ప్రత్యేక రైలును ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్






కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటుచేసిన కాకినాడ-ప్రయాగ్ రాజ్ ప్రత్యేక రైలును శనివారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ జిల్లా ప్రజల సౌకర్యార్థం మహా కుంభమేళాకు అదనపు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర రైల్వేశాఖ మంత్రికి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిన సంగతి విదితమే. కాగా శనివారం మధ్యాహ్నం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే అధికారులు, ప్రయాణికుల సమక్షంలో జెండా ఊపి రైలును ప్రారంభించారు, అనంతరం కాకినాడ నుండి సామర్లకోట వరకు స్లీపర్ బోగిలో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి కుంభమేళాలో పుణ్య స్థానాలు ఆచరించి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ కుంభమేళకు వెళ్ళ్తున్న భక్తులకు పండ్లు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ తుమ్మల బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లాజర్ బాబు, నాయకులు నున్న దొరబాబు, మాదేపల్లి శ్రీనివాస్, రావు అక్షయ్, నాగేశ్వరావు, ధనబాబు, మనోజ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోడ్ ముగియగానే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని లోకేష్ తెలిపారు అన్నారు. శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించడం ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక కావాలని మంత్రి ఆకాంక్షించారు. అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణ సారధ్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు. తరగతుల నిర్వహణతోపాటు మౌలిక అవసరాలు కల్పించామన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ ఇష్టపడి చదవాలని అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని మంత్రి తెలిపారు. అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందాలని పట్టుదలతో ఏకాగ్రతతో చదివితే విజయం వరిస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు రావాలనే సదుద్దేశంతో మంత్రి రామానాయుడు కల్పించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొందడం ద్వారా ఆయనకు బహుమతి ఇవ్వాలన్నారు.దాదాపు 50లక్షల వరకు ఖర్చు పెడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయనకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి అన్నారు. ఈకార్యక్రమంలో శిక్షణ తరగతుల ప్రిన్సిపల్ డి.నాగలింగేశ్వరరావు, కోఆర్డినేటర్ దీప్తి అప్పారావు,ట్రస్టు సభ్యులు బొక్క రమాకాంత్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్, గుమ్మల్లవీరస్వామి,రావూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయంతో ఏలూరులో సంబరాలు..

మొదటిపేజీ తరువాయి

ఈకార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, నడపన దాన భాస్కరరావు, గుమ్మడి చైతన్య, బాడీత నారాయణ రావు, అడపాక సురేష్, బలపకుర్తి కుసుమ,శేష ,నాగం శివ, అగ్రహారపు వెంకటేశ్వర రావు, పసుపులేటి మనోహర్ ప్రసాద్, మరక రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని యువతను మోసగించిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం కొవ్వూరు పట్టణంలోని హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు, మరియు శ్రీ అభ్యాస హై స్కూల్ నందు, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మొదటి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్‌కు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆర్థిక లోటును భర్తీ చేస్తూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, మే,జూన్ నాటికి తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పథకాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.7 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు కు కృషి చేయాలని మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ కు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్, కోటిని బాలాజీ, క్లస్టర్ ఇన్చార్జ్ పెనుమాక జయరాజు, హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ ఆంటోనీ, శ్రీ అభ్యాస స్కూల్ ప్రిన్సిపాల్ రఘురాం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిశ్రా కమిషన్ రద్దు చేయాలి - కొల్లేరు,పోలవరం పై విచారణ జరపాలి

– కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కొల్లేరు భూ ఆక్రమణలు పై ,పోలవరం నిధుల స్వాహా పై కమిషన్ వేసి విచారణ జరిపి,ఆక్రమణదారులను జైల్లో పెట్టండి. జ్వరం తగ్గి,ఆరోగ్యం కుదుటపడిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నెలాఖరులోలోగా కొల్లేరుకు రండి. భూ అక్రమణాలను పరిశీలించండి. ఒకప్పుడు కొల్లేరు భూముల విస్తీర్ణం ఎంత? నేడు కొల్లేరు భూముల విస్తీర్ణం ఎంత? ఈ విషయం తేలాలి.చిత్తూరు జిల్లాలో భూ ఆక్రమణలు జరిగాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించాడు. అలాగే కొల్లేరుపై కూడా కమిషన్ వేయాలని కోరుతున్నాను మాల,మాదిగల వర్గీకరణ కోసం చంద్రబాబు ప్రభుత్వం నియమించిన మిశ్రా కమిషన్ ను రద్దు చేయాలని కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు.శనివారం ఏలూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు.పోలవరం ప్రాజెక్టులో ఒక ముఖ్యమంత్రి 6వేల కోట్లు సంపాదించాడని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ అనుకుంటున్నారు.మొన్న ఎప్పుడో నాకు భయం లేదని చంద్రబాబు నాయుడు అన్నట్లు నేను విన్నాను. మీకు నిజంగా భయం లేకపోతే, దమ్ముంటే పోలవరంపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశించండి. రాష్ట్రాన్ని విభజన చేసిందని కాంగ్రెస్ పార్టీని అందరూ తిడుతున్నారు. కానీ అసలు విషయం ఏమంటే దళిత విభజన రాష్ట్ర విభజనకు దారితీసింది. నర్సు ఉద్యోగాలు,క్లార్క్ ఉద్యోగాలు, జూనియర్ ఇంజనీరింగ్ ఉద్యోగాలు కొరకు వర్గీకరణ కావాలంటున్నారు. ముఖ్యమంత్రి పదవుల్లో రావాలి. దేశ సంపదలో వర్గీకరణ కావాలి,సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ జరగాలి. అటు తెలంగాణ,ఇటు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ రెండు కులాలే పాలిస్తున్నాయి. 50శాతం ఉన్న ఓబీసీలు ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి కాలేకపోయారు. తెలంగాణ, ఏపీలో ఓబీసీ ముఖ్యమంత్రి ఎందుకు కాకూడదు? దళితుల జోలికి రావొద్దని చంద్రబాబు నాయుడుకు తెలియజేస్తున్నాను. మిశ్రా కమిషన్ వేసి జిల్లాల్లో తిరుగుతూ, మాల మాదిగలకు తగాదాలు తెలుగుదేశం పార్టీ పెట్టింది.నేను ఎన్నో జడ్జిమెంట్లు చదివాను. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన పనికిమాలిన జడ్జిమెంట్ ను నేనెప్పుడూ చదవలేదు. దేశ సంపదను అందరూ పంచుకోవాలని ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేసింది. కానీ నేడు దేశ సంపదంతా, మార్వాడీలకు,గుజరాతీలకు, అధానీలకు పోతావుంది. దేశ జనాభాలో 25శాతం ఉన్న ఎస్సీ ఎస్టీలకు, అలాగే ఓబీసీలకు దేశ సంపదలో సమాన వాటా కావాలి. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలి.జగన్ మళ్లీ రాడు రాడు.అని కరాఖండిగా చెబుతున్నానని చింతా మోహన్ అన్నారు.

– సూపర్ 6 – బాబు ఫెయిల్ –

ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నోరు జారడు. సూపర్ సిక్స్ ఇస్తామన్నాడు. అధికారంలోకి వచ్చాక, అమలు చేయడం నావల్ల కాదని చేతులెత్తేశాడు. ప్రజలు నిరాశతో ఉన్నారు. వర్గీకరణ వల్ల ఆంధ్రాలో నూటికి 90 శాతం ఉన్న మాలలు చంద్రబాబుపై కోపంగా ఉన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ అంటేనే ఛీ. థూ అన్నవాళ్లు ఇప్పుడు ప్రేమగా పలకరిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రజలు ఉన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ మంచి రోజులు రానున్నాయని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తెలియజేశారు.

# ఢిల్లీ ఎన్నికలు బిజెపి పట్ల విశ్వాసాన్ని పెంచాయి : పివిఆర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బిజెపి70 స్థానాల్లో 48 సీట్లు సాధించడం ప్రధానమంత్రి మోడీ నాయకత్వం పట్ల దేశ ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని రుజువు చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు ( పివిఆర్ ) అన్నారు. శనివారం నరసాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశానికి మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ, బిజెపి నాయకత్వం పట్ల అమితమైన విశ్వాసంతో అవకాశం కల్పించారని ఆయన అన్నారు. ఈ ఘన విజయానికి కారణమైన ఢిల్లీ ప్రజలకు, మన పార్టీ నాయకత్వానికి, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ హెూం శాఖ మంత్రి అమిత్ షా,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి,జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి తదితరుల కృషి ఈ విషయంలో ఎంతో ఉన్నదని పివిఆర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి, నాయకత్వం, అభివృద్ధి ప్రాధాన్యతా విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతును స్పష్టంగా ప్రతిబింబిస్తుందని అన్నారు.

# సూపర్ లీగ్ మ్యాన్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ టీం ఎంపిక





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్( ఏపీ ఎఫ్ఏ) వారి ఆధ్వర్యంలో ఏపీ సూపర్ కప్ లీగ్ మన్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ టీం కు గాను 22 మంది ఫుట్బాల్ క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.ఎస్.ఎస్.పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ సూపర్ కప్ అధ్యక్షులు పర్వతనేని అలీబాబా మాట్లాడుతూ కొల్లేరు క్లబ్‌తో పాటు మిగిలిన ఏడు క్లబ్ టీం లతోపాటు అనంతపురం జిల్లా ఆర్.డి.టి సెంటర్లో ది.20 మార్చి నుండి 27 వరకు జరిగే మ్యాచ్లో ఆడతారని తెలియజేశారు. ఈ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు 5 లక్షల రూపాయల వరకు ప్రైజ్ మనీ అందిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రతిష్టాత్మకంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఎన్నికలలో(ఏపీ ఎఫ్.ఏ) ఏలూరుకి చెందిన జి.ఎస్.ఎస్.పవన్ కుమార్‌ని ఏపీ మీడియా కో–ఆర్డినేటర్ ఎంపికైనందు వల్ల అల్లూరి సీతారామరాజు మార్నింగ్ ఫుట్బాల్ క్రీడాకారులు,మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్లేయర్ గొంతిన రామకృష్ణ, వై.సూర్యప్రసాద్,కృష్ణాజిల్లా అధ్యక్షులు అనిల్,సురేష్, ఎన్.టి.ఆర్ జిల్లా బి.చక్రవర్తి, సైఫ్, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి ఏ.ప్రసాద్ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ క్రోచర్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ చైర్ పర్సన్ కోటిపల్లి పద్మ



**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలో డిజైనర్, న్యాయవాది సరిపల్లి స్మిత ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ క్రోచర్ సెంటర్‌ను మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోటిపల్లి పద్మ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన డిజైన్లు మహిళలు కోరుకుంటున్నారని వారికి అనుకూలంగా ఈ సెంటర్ ను ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయం అన్నారు. అధునాతన లేసు అల్లికలు, సారీ డిజైన్లు, ఇతర మహిళలకు అవసరమైన సదుపాయాలు ఈ సెంటర్లో ఏర్పాటు చేశారని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ పద్మావతి, గంట ఝాన్సీ లక్ష్మి, మేక శ్రీ లీల తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ల పై విజిలెన్స్ కేసులు ఎత్తివేయడం పట్ల ఎన్జీవో రాష్ట్ర నేత చోడగిరి హర్షం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో2014–2019 సంవత్సరాల్లో నీరు–చెట్టు పథకంలో పనిచేసిన ఇంజినీర్లపై ను గత ప్రభుత్వం కక్షసాధింపుతో పెట్టిన విజిలెన్స్ కేసుల నుంచి విముక్తి చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సహేతుకమైందని రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీవోల అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. నీరు–చెట్టు పథకం వలన కొన్ని వందల మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో బాగుకు నోచుకున్నాయని, పూడికతీత ద్వారా,చెక్ డ్యాంల నిర్మాణం, స్లూయిస్ నిర్మాణం. చెర్వు గట్టుల పటిష్టం చేయడం వలన గత ఐదు సంవత్సరాలలో ఎన్ని తుఫాన్లు వచ్చినా, వరద లొచ్చినా ఒక్క చెరు వు కూడా ఇబ్బంది పడకుండా ఉన్నాయని తెలిపారు.గండ్లు పడకుండా రైతులకు సాగునీరు అందించిన గొప్ప పథకం నీరు– చెట్టు అని శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్ని రాష్ట్రాలలో విజయానికి ఢిల్లీలో బిజెపి విజయం నాంది



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బి జె పి) 70 స్థానాల్లో 48 సీట్లు సాధించడం పట్ల గర్వంగా భావిస్తున్నామని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ బిజెపి అధ్యక్షులు జక్కంపూడి నాగేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ విజయం భారతీయ జనతా పార్టీ దేశంలో అన్ని రాష్ట్రాలలో విజయానికి నాంది అన్నారు. ఈ ఘన విజయానికి కారణమైన ఢిల్లీ ప్రజలకు, పార్టీ నాయకత్వానికి, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, హెూం శాఖ మంత్రి అమిత్ షా కి,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జె.పి నడ్డాకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి, కేంద్ర ఉక్కు ,భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకి,రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరికి, జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవికి ఈ సందర్భంగా అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడాల ఈశ్వర్ చంద్ర,భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లి కొండప్రసాద్, బోడా కనకరాజు,గవర పవన్ నాయుడు, అడ్డాల తులసి వీరదాసు, మల్లవోలు సురేష్, బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నంద అప్పలస్వామి, వినుకొండ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించండి





**– విప్ బొలిశెట్టి శ్రీనివాస్,వలవల బాబ్జి**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కూటమి నాయకుల అభ్యర్థించారు. రాబోయే ఉమ్మడి పశ్చిమ – తూర్పు గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరచిన అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ కి మద్దతుగా వారి విజయం కోసం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్,తాడేపల్లిగూడెం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వలవల మల్లికార్జునరావు,శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బందిని కలిసి పేరాబత్తుల రాజశేఖర్‌కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్య విలువ తెలిసినవారిగా విద్యావంతుల అభ్యున్నతికి దోహదపడేలా రాబోయే రోజుల్లో పట్టభద్రులకు ఉపయోగపడే విధంగా అనేక పథకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడి మీ ఓటుతో మీ కోసం పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఏ విధంగా పట్టభద్రులను పట్టించుకోకుండా కేవలం ప్రజా ధనాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిందన్న విషయం మీ అందరికీ తెలుసు కాబట్టే ఆ ప్రభుత్వ హయంలోనే జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో అన్ని చోట్ల కూటమి అభ్యర్థులనే గెలిపించారని అన్నారు. ఇప్పుడు కూడా మీ కోసం పనిచేసే పేరాబత్తుల రాజశేఖర్ ను మీ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండని కోరారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ సంయుక్త కార్యదర్శి పాబోలు వేంకటేశ్వర రావు,టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు,కూటమి నాయకులు వర్తనపల్లి కాశీ,పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, మైలవరపు రాజేంద్ర ప్రసాద్, పసల కొండ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు రాయితీల కోసం తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**– ఏవో అడబాల జోషిలా**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎన్రోల్మెంట్ ఐడిని పొందాలని మండల వ్యవసాయ అధికారి అడబాల జోషిలా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్రి స్టాక్ అనేది రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సేవలను పొందడంలో సహాయకపడే ఒక వ్యవస్థ అని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలు (అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్) తదితర రాయితీలు పొందాలంటే తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా దీనిని తీసుకుని రావడం జరిగిందన్నారు. రైతులు సమీపంలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్స్ లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేస్తున్నారని తెలిపారు. ఇందుకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, ఆధార్ కి లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకుని వెళ్తే సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు.క్షేత్రస్థాయిలో వీఏఏ,వీఆర్వోలు సమాచారాన్ని రైతులకు తెలియజేసి,అవగాహన కల్పించడం జరిగిందన్నారు.కావున రైతులు రైతు సేవ కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

## బిజెపికి అఖండ విజయం కల్పించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** లిక్కర్ స్కామ్, వాటర్ స్కామ్, అవినీతి కేజ్రీ వాల్ ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు తిరస్కరించి,అభివృద్ధి కాంక్షిస్తూ అవినీతి రహిత పాలనకై జాతీయ వాదమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అఖండ విజయంతో స్వాగతించిన ఢిల్లీ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతున్నానని శ్రీ స్వామి వివేకానంద ప్రజా పరి రక్షణ సమితి అధ్యక్షులు కోలా భాస్కరరావు పేర్కొన్నారు. దేశ నలుమూలల్లోనే కాక నేడు భారత రాజధాని ఢిల్లీలో సైతం విజయ పతకం ఎగుర వేసి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలకు భారత్ విశ్వగురుగా వెలుగొందాలని కోరుతూ ప్రియతమ ప్రధాని, నరేంద్ర మోడీకి అభినందనలు,ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

# బిజెపి ఘన విజయంతో విజయోత్సవ సంబరాలు

**– మోడీ, అమిత్ షా, నడ్డా, శ్రీనివాస్ వర్మ చిత్ర పటాలకు పాలాభిషేకం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో భీమవరంలోని బిజెపి నరసాపురం పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శనివారం సాయంత్రం బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో మోడీ, అమిత్ షా, నడ్డా, శ్రీనివాస్ వర్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని జై బిజెపి జై నరేంద్ర మోడీ నినాదాలు చేసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో బిజెపికి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ ప్రజలు అధికారాన్ని అందించడం ఆనందంగా ఉందని, ప్రధాని మోడీ సమర్థవంతమైన పాలన చూసి అభివృద్ధి సంక్షేమం కోసం తిరిగి బిజెపికే పట్టం కట్టారని ఆమె అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులు భారీ మెజార్టీ తో విజయం సాధించారని అన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ మాట్లాడుతూ అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు చరమగీతం పాడిన ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోర రామ్మూర్తి, రావూరి సుధా, ఉన్నమట్ల కబర్ది , ఒబిలిశెట్టి ప్రసాద్ రావు, ఏడుకొండలు, షేక్ మొహిద్దీన్, గోవర్ధన్, పవన్ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు : జీలుగుమిల్లిలో శ్రేణుల సంబరాలు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఢిల్లీ ఎన్నికలలో బిజెపి గెలుపుతో జీలుగుమిల్లిలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి జిల్లా నాయకులు కొండపల్లి ప్రసాద్ నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశంలో బిజెపి పార్టీ మరింత బలపడిందని అన్నారు. ఢిల్లీ గెలుపుతో అన్ని పార్టీలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నాయని అన్నారు. 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టడం మర్చిపోలేని విజయం అన్నారు. ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో కనుమరుగైపోయిందని అన్నారు. మోడీ 3.0లో దేశం అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కరిబండి నాగరాజు,జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, కక్కిరాల రాము తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా నుండి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలకు 16 మంది ప్రతినిధులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6,7,8 తేదీలలో శ్రీకాకుళంలో జరుగుతున్నవి. ఎనిమిదో తేదీ శనివారం మహాసభ ప్రతినిధుల సభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చలో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు రాష్ట్రంలో ఏఐవైఎఫ్ ను నిర్మాణపరంగా అభివృద్ధి చేయుటకు ఈ మహాసభలు దోహద పడతాయని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఏలూరు జిల్లాలో ఏఐవైఎఫ్ నిర్వహించిన కార్యక్రమాలను మహాసభలో రాజు ప్రస్తావించారు. ఏలూరు జిల్లా నుండి రాష్ట్ర మహాసభలకు 16 మంది ప్రతినిధులు హాజరైనట్లు తొర్లపాటి రాజు తెలిపారు.

## వైభవోపేతంగా సువర్ణలక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు

**– పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం రూరల్ మండలం బంగారు గూడెం గ్రామంలోని భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సువర్ణలక్ష్మీ నరసింహ స్వామి వారి 6వ వార్షిక కళ్యాణమహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వీరిని ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ సమయమంతుల శ్రీహరి రావు,కమిటీ సభ్యులు ఆహ్వానం పలికి శాలువతో సత్కరించి స్వామి వారి ఫోటో ప్రతిమను అందజేసారు. శ్రీధర్ మాట్లాడుతూ స్వామివారి ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలు పాల్గొనడంఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా మరో ముఖ్య అతిథిగా లయన్ గట్టిం మాణిక్యాల రావు విచ్చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయానికి కృషి చేయాలి





**– శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపు**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు కోరుతూ నియోజకవర్గ కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తనకు తల్లి లాంటిదని పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుంటానని రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించి తీరాలని అన్నారు. ఈ విజయంలో కూటమి నాయకులంతా కృషి చేయాలని అన్నారు. విభేదాలు సృష్టించి పార్టీని బజారుకు ఈడిస్తే సహించేది లేదన్నారు. పోలవరం నియోజకవర్గం ఎన్నడు లేని విధంగా 250 కోట్లతో అభివృద్ధి చేసామని అన్నారు. మరో 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా సంతకం చేసి నిధులు విడుదలకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి ఉందని వెల్లడించారు. ప్రతి నాయకుడు కార్యకర్త నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ లందరినీ కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వారికి వివరించి తమ మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ కు వేసి గెలిపించేలా కృషి చేయాలన్నారు. జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ 9 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించి ఎమ్మెల్సీ ఎన్నికలలో పాటించాల్సిన నియమ నిబంధనలను కూటమి నాయకులకు వివరించారు. ప్రతి ఓటు కూటమి అభ్యర్థికి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము. బిజెపి నాయకులు కె నాగరాజు.బొరగం వెంకటలక్ష్మి, చాత్రాతి ప్రసాద్, ఎంపీటీసీ నాలి శ్రీను , కొండపల్లి ప్రసాద్. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్టవరం,గొంది గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని గొంది, చిట్టవరం గ్రామాలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోరుతూ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

నర్సాపురం నియోజకవర్గ అబ్జర్వర్ గుత్తుల సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు.

అనంతరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు వ్యక్తుల దగ్గరికి వెళ్లి పెరబత్తుల రాజశేఖరంకు 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ ఓటర్స్'ని కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, తెలుగుదేశం నాయకులు సైనికులు వీర మహిళలు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే 'మద్దిపాటి'





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఐఎస్ జగన్నాధపురం లో సుందరగిరి పై స్వయం వ్యక్తిగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవముగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని పెండ్లి కుమారులుగాను అమ్మవారు పెండ్లి కుమార్తెలను చేసి ప్రత్యేక వేదికపై ఉంచి అర్చకులు వేద పండితులు వేదమంత్రోత్సవాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజుపాల్గొనిపూజలు నిర్వహించుకున్నారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పాల పొంగులు చేసి నెత్తిపై పెట్టుకుని జై లక్ష్మీనరసింహస్వామి అంటూ క్యూలైన్లో వెళ్లి స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు.ఎమ్మెల్యే మద్దిపాటి పలు గ్రామాలలో ప్రజలతో మమేకమై ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు రామసింగవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉండుర్తి రమణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. జి కొత్తపల్లి గ్రామంలో పార్టీ నాయకులు రేగంటి వెంకటేశ్వరరావు నూతన జెసిబి ని టెంకాయ కొట్టి ప్రారంభించారు.

అలాగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థి పెరబత్తుల రాజేష్ శేఖర్‌కి మీమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షులు రేగంటి రాంబాబు, గ్రామ సర్పంచి కస్సె శ్రీహరి,రాచ మంటే శ్రీను, మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్, నాదెండ్ల వేణు, పోతన ధర్మయ్య, దాకారపు నరసింహమూర్తి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపద సృష్టించే బృహత్కార్యం కూటమితోనే సాధ్యం

**– ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)**



**ఏలూరు,మేజర్ న్యూస్:** సంపద సృష్టించే బృహత్కార్యం కూటమి ప్రభుత్వాధినేతలతోనే సాధ్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఎమ్మెల్యేని కలుసుకుని ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కేటాయించాలని కోరారు. అలాగే ఇంకొంతమంది తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన వారికి భరోసా కల్పించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సంక్షేమాల మూలాలు సంపద సృష్టించ గలిగే పరిస్థితుల్లోనే ఉంటాయనే వాస్తవాలను విస్మరించిన గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఖాజానాను ఖాళీ చేసేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమశిక్షణతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవహారాలు సాగుతున్నాయని, అంతేకాకుండా పలు దేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, నాగరాజ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీడి ఫార్ములతోనే జీవితంలో విజయం

**– సాంఘిక సంక్షేమ, జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** సాధించాలనే కోరిక, సంకల్పం, క్రమశిక్షణలతో కూడిన త్రిడి ఫార్ములా పాటిస్తే ఏ విద్యార్థి అయినా జీవితంలో విజయం సాధిస్తారని ఏలూరు జిల్లా సాంఘిక సంక్షేమ జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్ అన్నారు. స్థానిక అమీనా పేటలో గల బాలికల వసతిగృహ ప్రాంగణంలో ఏ.ఎస్.డబ్ల్యూ ఏలూరు ఏరియాలో గల 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాతరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పుస్తకాలు బాగా చదివినవారు అన్ని పోటీ పరీక్షలో సఫలమవుతారని, సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల- ల్లోనూ, పాలిటెక్నిక్ కాలేజీ ల్లోనూ,ట్రిపుల్ ఐటీ కాలేజీలోమ సీట్లు సాధిస్తారన్నారు. సాంఘిక సంక్షేను కార్యాలయ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జవాబులు పదే పదే పునశ్చరణ చేయడం ద్వారా ఎక్కువ మార్కులు సాధిస్తారన్నారు. ఏ.ఎస్.డబ్ల్యూ బి.రమేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యకు 10వ తరగతే మొదటి మెట్టని, కాఉన్న విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు.

కార్యక్రమంలో ఈ.ఎం.హెచ్.సి ఏలూరు,1, డబ్ల్యూ హెచ్ ఓ కొవ్వలి,కూచింపూడి, ఏలూరు బాలికల వసతిగృహ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వసతిగృహ వార్డెన్స్ వి. విజయలక్ష్మి, సత్యనారాయణ, రామారావు, సురేష్, రాజాబాబు, రాధాదేవి, ఆర్.ఎస్ మంగళ వెంకటేశ్వరమ్మ, మెంటార్స్ రాగోలు రామారావు, లక్ష్మణ కుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది యాత్రికులకు పులిహోర పంపిణీ చేసిన నాయకర్,కొత్తపల్లి,రామరాజు







**నరసాపురం,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణానికి వెళ్లి వచ్చే భక్తులకు నరసాపురంలో శనివారం పులిహోర, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జనసేన, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు లు ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అంతర్వేది వెళ్లి యాత్రికులు వివిధ ప్రాంతాల నుండి నరసాపురం మీదగా ప్రయాణిస్తారని, యాత్రికులు ఆకలితో ఇబ్బంది పడకుండా ప్రతి ఏటా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇతర జిల్లాల నుండి, అనేక మంది భక్తులు నర్సాపురం నుండి ప్రయాణిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొండపాటి స్వాములు,పొన్నాల నాగబాబు, అధికారి అనంతరామా రావు,పెండ్ర శ్రీనివాస్,జక్కం శ్రీమన్నారాయణ,గుగ్గిలపు మురళి,వాతాడి ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం జనసేన పార్టీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘పేరాబత్తుల’ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో భాగంగా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర కూటమి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అందులో భాగంగా క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, మండల పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లు దగ్గరకి నేరుగా వెళ్లి వివరించాలని సురేంద్ర తెలియజేశారు. ఓటర్ల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మందాడ అవినాష్,బీసీ సెల్ నాయకులు కడలి గోపి,31వ వార్డు ఇంచార్జ్ దనాని సూర్య ప్రకాష్,జనసేన నాయకులు శిడగం సూరి, తుల రామలింగేశ్వరరావు, టీడీపీ 26వ వార్డు కార్యదర్శి బుద్ధరాజు గోపాల కృష్ణ రాజు, వార్డు ప్రెసిడెంట్ కావురు ముత్యాల రాజు,కశింకోట మండలం టీడీపీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు, అనకాపల్లి మండలం తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ,కోలుకూరి శ్రీనివాస్, దొరబాబు, బీరా కిరణ్, మళ్ల సాంబమూర్తి కొల్లు ఉదయ్ పవన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం ఛారిత్రాత్మక విజయం : కీర్తి



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఢిల్లీ పీఠానికి కైవసం చేస్తున్నటువంటి శుభ సందర్భంలో కీర్తి రాంప్రసాద్ వసతి గృహంలో కార్యకర్తలు మిఠాయిలు పంచి పెట్టినారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ

ఢిల్లీ అతికొద్దీ కాలంలోనే ఆప్ నిజస్వరూపం బయట పెట్టుకుని అవినీతి అరాచకాలతో నిండిపోయినటువంటి పార్టీని ఢిల్లీ ఓటర్లు క్రేజీవాల్ నివారి పార్టీని చీకొట్టి బిజెపికి అఖండ విజయం అందించినందుకు వారికి ముందుగా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసినారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనా విధివిధానాలు చూసి ఇలాంటి నిష్కలంకుడు పనిచేస్తున్నటువంటి నిష్కలంకమైన పార్టీకి అధికారం ఇవ్వాలని ఢిల్లీ ప్రజలు బిజెపికి అఖండ మెజార్టీ అందజేశారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లా శ్యామల రాజు గౌడ్,లక్ష్మయ్య, కునుకు బలరాం,కళ్యాణి, పేరం ప్రసాద్, నంగిడ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## అమలు కాని ఎన్నికల నిబంధనలు : చోద్యం చూస్తున్న అధికారులు - సిపిఎం







**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని, అధికారులు చోద్యం చూస్తూ కూర్చున్నారని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడోక ప్రకటన చూస్తూ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటింగ్ ఈ నెల 27వ తేదీన జరుతుందని ఈ నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు.

చింతమనేని ప్రభాకర్ ఎం.ఎల్.ఎ.గా ఉన్న దెందులూరు నియోజ కవర్గంలోని పెదవేగి మండలానికి చెందిన విజయరాయ్, నడిపల్లి, రామచంద్రాపురం, రాయన్నపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని ఆరోపించారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం,కలరాయన గూడెం, బోగోలు, కామవరపుకోట పలుచోట్ల ఫ్లెక్సీ బోర్డులు ఉన్నాయని, అలాగే హైందవ శంఖారావం బోర్డుల్లో ఎన్నికల నిబంధన కిందకు రాకపోయినా అందులో బీజేపీ రాష్ట్ర నాయకులు గారపాటి చౌదరి ఫోటో దర్శనమిస్తుందని, జనసేన జిల్లా ముఖ్య నాయకుడు కరాటం రాంబాబు ఫోటో జంగారెడ్డిగూడెంలో గురవాయిగూడెం పలుచోట్ల దర్శనం ఇస్తుందని అన్నారు.

ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తూ ఈ ఫోటోలు ప్రదర్శిస్తున్న అధికార కూటమి పార్టీ నాయకులు,వాటిని పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల ‘పులి’ హర్షం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఢిల్లీ రాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించటం పట్ల సీనియర్ రాజకీయవేత్త పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు. ఈ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. లిక్కర్‌స్కామ్‌తో కేజ్రీవాల్ ప్రతిష్ట దెబ్బతిందన్నారు. అవినీతిపరులకు ఢిల్లీ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.

## ఢిల్లీ విజయంతో నూజివీడులో బిజెపి శ్రేణుల సంబరాలు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఢిల్లీలో బిజెపి ఘనవిజయం సాధించటంతో నూజివీడు బిజెపి పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. శనివారం స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన సంబరాలులో పార్టీ నాయకులు ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుంటూ జై బిజెపి,జై జై మోదీ అంటూ నినాదాలు చేశారు. 27 సంవత్సరాల ఢిల్లీ రాజకీయ చరిత్రని ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి తిరగరాసిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. సుస్థిర, సూపరిపాలన, సర్వతోముఖాబివృద్ధితో పాటు దేశ సమైక్యత, సమగ్రతలు బిజెపి పాలన వలనే సాధ్యమనే విషయాన్నీ ఢిల్లీ ప్రజలు తమ తీర్పు ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోను అప్పారావు,వై.ఎస్. దొర్రై, ఎం. రాజశేఖర్, శివరాజు వసుంధరాదేవి, మాటూరి రవికాంత్, మాగంటి వాసు మాస్టరు, భావరాజు పుల్లారావు, రాయపాటి విజయ లీలా జ్యోతి,అంబటి మల్లేశ్వరరావు, దద్దనాల రవికిషోర్, షేక్ అలీషా, రాజేంద్ర ప్రసాద్,దోసపాటి మల్లిఖార్జున జగదీష్, షేక్ బాజీమా,షేక్ రఫీ యోగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు కళా పరిషత్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మార్చి 15,16,17 తేదీలలో నిర్వహించు పాలకొల్లు కళా పరిషత్ 16 వ జాతీయ స్థాయి నాటికల పోటీల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షుడు కె.వి.కృష్ణవర్మ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించి కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ,ఉపాధ్యక్షులు డాక్టర్ కె.ఎస్.పి.ఎన్.వర్మకు అందజేశారు.ఈ సందర్భంగా కె.వి.కృష్ణవర్మ మాట్లాడుతూ కళలకు నిలయమైన పాలకొల్లులో నాటక పరిషత్‌లు ఆరు దశాబ్దాలుగా నాటక పోటీలు నిర్వహిస్తూ నాటక రంగానికిఎనలేని సేవలు అందించాయని అదే స్ఫూర్తితో పాలకొల్లు గత 16 సంవత్సరాలుగా నాటిక పోటీలు నిర్వహిస్తున్నామని,అందుకు సహకరిస్తున్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ కార్యదర్శి జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ నాటిక పోటీలు బస్ స్టాండ్ సెంటర్ లో అడబాల దియేటర్స్ వెనుక ఖాళీ స్థలంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ, కోశాధికారి కొణిజేటి గుప్త, షేక్ పీర్ సాహెబ్,నడపన శ్రీనివాసరావు, జిఎస్ఎన్.రవి, రెడ్డి వాసు,సోమంచి శ్రీనివాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# అభయ రక్షక దళ సభ్యులచే అవగాహన కార్యక్రమాలు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు,ఎస్సై కాంతిప్రియ సిబ్బందితో మహిళా రక్షణ కోసం అభయ రక్షక దళం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మహిళలు,బాలికల రక్షణను దృష్టిలో ఉంచుకొని, అభయా రక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహింరు. సైబర్ నేరాలు, మహిళలపై ఆకతాయిల వేధింపులు, ఇతర భద్రతా సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో,అభయ వాహనం ద్వారా ప్రజలకు దృశ్యరూపంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, మహిళల భద్రతకు అవసరమైన సూచనలు,ఆత్మరక్షణ పద్ధతులపై మార్గదర్శనం అందిస్తున్నారు.

ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు, బాలికలు తమ భద్రతకు సంబంధించిన సమాచారం పొందుతూ, అజాగ్రత్తగా ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోంది. టోల్ ఫ్రీ నెంబర్ 112 సైబర్ నేరాల నిర్మూలన కొరకు 1930 బాల్య వివాహాల నిర్మూలన కొరకు 1098 ఆసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కొరకు ఏలూరు జిల్లాలో వాట్సాప్ నెంబర్ 9550351100 ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రజలకు అభయ రక్షక దళ సభ్యులు అవగాహన కలిగిస్తున్నారు.

## ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగులకు ఉత్తమ సేవలు అందించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటి ఆద్వర్యంలో ప్రత్యేక ఉపాద్యాయులకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జిల్లా విద్యాధికారి యం.వెంకట లక్ష్మమ్మ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచా లకులు బి.రామ్ కుమార్ , డి.సి.ఇ.బి సెక్రటరీ ఎ.సర్వేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా యం.వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాలలో ప్రత్యేక ఉపద్యాయులుకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రతి ప్రత్యేక ఉపా ద్యాయులు ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా తెలుసుకున్న అంశాలను దివ్యాంగుల అభివృద్ధికి తోడ్పుడలాని అన్నారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటి భవిష్యత్తులో మరికొన్ని శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బి.రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదునిక విద్య విదానాలను తెలుసుకొని దివ్యాంగులకు సేవలు అందించాలని అన్నరు అనంతరం సంస్థఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ .పెద్దిరెడ్డి మాట్లాడుతూ మా సంస్థ గత 37 సంవత్సరాలుగా అనేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అతిధులు సర్టిఫికేట్ అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఇ. ప్రోగ్రాం కొర్డినేటర్ డి.శ్రీనివాస రెడ్డి,నారాయణ రెడ్డి,నాయుడు ,రాంజీ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో సంబరాలు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాన్ని పొందడంతో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో సందడి చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని అధిరోహించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగమైన భారతీయ జనతా పార్టీ గెలుపు తమకు గెలుపేనని ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 16వ డివిజన్ శాఖ కార్యదర్శి కొల్లూరి సుధారాణి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఊరికి దూరంగా,ముంపు ప్రాంతాల్లో చాలీ చాలని సెంటు భూమి పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఇచ్చిన సెంటు భూమిని, రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లుగా పెంచి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదవాడి సొంతంటి కలను నిజం చేసేందుకు తక్షణమే ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏలూరు ఏరియా సమితి గత 15 రోజులుగా నమోదు చేసిన అర్జీలను ఈ నెల 10వ తేదీన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు



చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ గారికి అందించి పేదవాడికి సొంతిల్లు దక్కించడానికి సిపిఐ చేసే పోరాటంలో సెంటు స్థలం పొందిన లబ్ధిదారులతో పాటు టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు,ఇప్పటి వరకు ఇళ్లు మంజూరు కాని వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, అడ్డగర్ల లక్ష్మీబళ్ల కనకదుర్గారావు,గొర్లిస్వాతి పాల్గొన్నారు.

## 13 నుంచి పీసా కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు

**– ఎంపీడీవో వెంకటలక్ష్మి వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని పీసా కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.వెంకటలక్ష్మి శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఒకరోజు మండల స్థాయి పీసా శిక్షణ తరగతుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు పీసా కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు స్వయం సహాయక సంఘాల లీడర్లకు సచివాలయం సిబ్బందికి మండల స్థాయి అధికారులకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణా తరగతులలో పాల్గొనాలని శిక్షణ తరగతులకు ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ చేయబడిన ఫోన్ నెంబర్ కావాలని కోరారు.

## మహిళలను భయభ్రాంతులకు గురిచేసిన ముగ్గురుని అరెస్ట్ చేయాలి

**– భజరంగదళ్ ప్రముఖులు డిమాండ్**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మహిళలపై దుశ్చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్దళ్ ప్రముఖులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతాణుకు మండలం దువ్వ గ్రామంలో రథసప్తమి సందర్భంగా సూర్య నారాయణ దేవాలయం వద్ద భజన చేస్తున్న మహిళలపై మద్యం సేవించి, బైక్లు మీద వచ్చి ముగ్గురు దుండగులు వచ్చి భౌతిక దాడులుకు అల్లర్లకు పాల్పడడాన్ని జిల్లా సహ సంయోజక్ బొంతు నాగరాజు జీ లుగు మిల్లి మండల బజరంగ్ దళ్ ప్రముఖ కూరాకుల లక్ష్మణ్ వీరంకి బాలు తీవ్రంగా ఖండించారు. భయభ్రాంతులకు గురిచేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఇటువంటి దశ్చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేనిచో బజరంగ్దళ్ ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ బొంతు నాగరాజు, సహ సంయోజిక్ కూరాకుల లక్ష్మణ్, వీరంకి బాలు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కొత్తపల్లి



**అంతర్వేది,నర్సాపురం,మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు. శనివారం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం సందర్బ ంగా ఆయన హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

## చాటపర్రు గీతా కాలనీలో రోడ్లు డ్రైన్లు లేక ప్రజల ఇబ్బందులు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** గీత కాలనీ చివర రోడ్లో ఇటీవల జెసిబి వల్ల మెయిన్ పైప్ లైను దెబ్బతింటే ఆ పైప్లేన్ ద్వారా వాటర్ లీక్ అవుతున్న పంచాయతి అధికారులు పట్టించుకోవడం లేదు. గీతా కాలనీలోని ప్రజా సమస్యలపై శనివారం సాయంత్రం సిపిఐ,బికేఎంయు నాయకులు పరిశీలన చేసి ప్రజల ఇబ్బందుల్ని గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,నాయకులు పొట్టేలు పెంట య్య,గీతా కాలనీ వాసులు ముత్త నాగరాజు, సిన్ని శ్రీనివా సులు,సుబ్బారావు, కే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.